# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
28-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 10

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఒకవైపు రేవంత్.. మరోవైపు కవిత.. మధ్యలో హరీష్ రావు!

ట్రబుల్స్ లో ట్రబుల్ షూటర్ ...సిద్దిపేట పై వైరిపక్షాల గురి

కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిస్తే మంత్రిని చేస్తానన్న రేవంత్

కెసిఆర్ వారసురాలిగా నియోజకవర్గాన్ని అందిపుచ్చుకునే పనిలో కవిత





మిగతా 2లో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

గులాబీ పార్టీ ట్రబుల్ షూటర్ హరీష్ రావు కలవర పడుతున్నారా? సీఎం రేవంత్ ప్రకటనతో ఆయనలో కలవరం మొదలైందా? మరోవైపు కవిత వెంటాడుతున్నారా? వచ్చే ఎన్నికల్లో ఆమె సిద్ధిపేట నుంచి పోటీ చేస్తారా? డీ లిమిటేషన్ లో సిద్ధిపేట మహిళలకు రిజర్వ్ అవుతుందా? హరీష్ రావు ఆ నియోజకవర్గాన్ని వదులుకోక తప్పదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి.

**సిద్ధిపేట పై రేవంత్ ఫోకస్..**

ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేట నియోజకవర్గంలో పర్యటించారు. దశాబ్దాలుగా ఒకే కుటుంబానికి అవకాశం ఇచ్చారని.. కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రిని చేస్తానని ఓపెన్ ఆఫర్ ప్రకటించారు. అయితే ఇది హరీష్ రావు లో కలవరపెట్టే అంశం. అందుకే ఆయన సైలెంట్ గా ఉండకుండా ఎదురుదాడి మొదలుపెట్టారు.

## డిజైన్లలో లోపం వల్లే..

కాళేశ్వరం బ్యారేజీల వైఫల్యానికి కారణమదే

ఇప్పటికైనా డిజైన్ ఎలా చెయ్యాలో నేర్చుకోండి

సమస్య ఉన్న చోటే రంధ్రం చెయ్యండి

ఇరిగేషన్ అధికారులకు ఎనడీఎస్ఏ ఛైర్మన అనిల్‌జైన క్లాస్

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై సమీక్ష



కాళేశ్వరం బ్యారేజీల వైఫల్యానికి కాంక్రీట్ పటుత్వంలో లోపం కారణం కాదని, డిజైన్ లోపాలే కారణమని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ చైర్మన్ అనిల్ జైన్ అన్నారు. ఇంకెంతకాలం ఇలాగే ఉంటారు.. ఇప్పటికైనా లోపాల్లేకుండా డిజైన్లు ఎలా చేయాలో నేర్చుకోండి... అంటూ నీటిపారుదలశాఖలోని సెంట్రల్ డిజైన ఆర్గనైజేషన(సీడీవో) యంత్రాంగానికి క్లాస్ తీసుకున్నారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై అనిల్ జైన్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. నీటిపారుదలశాఖ క్షేత్రస్థాయి యంత్రాంగంతో పాటు సీఈ సీడీవో, కేంద్ర నీటి, విద్యుత పరిశోధన కేంద్రం(సీడబ్ల్యూపీఆర్ఎస్), ఆఫ్రీ ఇండియా(ముంబై-బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్లు బాధ్యత దక్కించుకున్న సంస్థ) ప్రతినిధులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అనిల్ జైన్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ డిజైన్లు సిద్ధం చేసే ప్రక్రియ ప్రారంభమైందా ? లేదా ? అని ఆరా తీశారు. నమూనా అధ్యయనాలు రాలేదని, పరీక్షల ఫలితాలు రాలేదని సీఈ సీడీవో బదులివ్వగా.. ఇంకెన్ని నమూనా అధ్యయనాలు

మిగతా 2లో



## కల్యాణ వైభోగమే..

వైభవంగా సీతారాముల కల్యాణం

భద్రగిరిలో పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

ఆలయ విస్తరణ పనులను ప్రారంభించిన ముఖ్యమంత్రి

నేడు శ్రీరామ పట్టాభిషేకం.. హాజరుకానున్న గవర్నర్


భద్రాద్రి కొత్తగూడెం: దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు జానకీరాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు భద్రాచలం తరలివచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో మిథిలా స్టేడియానికి సీతారాములను తీసుకువచ్చారు. ఆ తర్వాత వేదస్వస్తితో వివాహ వేడుకలు ప్రారంభిస్తూ ముందుగా

మిగతా 2లో

## జీవన్ రెడ్డి వాట్ నెక్స్ట్?!

### టార్గెట్ సీఎం రేవంత్ రెడ్డి


- ముఖ్యమంత్రి బృందం పైనే విమర్శనాస్త్రాలు
- ప్రజల్లోకి బలంగా వెళ్లేందుకు నిర్ణయం
- కాంగ్రెస్ పార్టీకి డ్యామేజ్ తప్పదా?
- ఉత్తర తెలంగాణలో మారనున్న రాజకీయ సమీకరణలు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

నాలుగు దశాబ్దాల బంధాన్ని తెంచుకొని కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు జీవన్ రెడ్డి. రాజీనామా చేస్తూ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి తో తాడో పేడో తేల్చుకుంటానని శపథం చేశారు. సీఎం కుర్చీ నుంచి దించేస్తానని హెచ్చరికలు జారీ చేశారు. రేవంత్ టార్గెట్ గానే జనం బాట పడతానని చెప్పేశారు.

ఈ తరుణంలో జీవన్ రెడ్డి నెక్స్ట్ స్టెప్ ఏంటి? పెద్దాయన ఆలోచన ఏంటి?



## బిజినెస్ లోన్ ఇప్పిస్తానని..

మ్యూల్ ఖాతాతో సైబర్ మోసం

ఓ కంపెనీ ఓనర్ ఖాతా తీసుకొని

ఆ అకౌంట్‌తో సైబర్ నేరాలు

రూ.2కోట్ల వరకు లావాదేవీలు

పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

బిజినెస్ లోన ఇప్పిస్తానని చెప్పి ఓ కంపెనీ యజమాని బ్యాంకు ఖాతా వివరాలను తీసుకొని,

మిగతా 4లో

## పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరా సాఫీగా సాగుతోంది


ఉన్నతస్థాయి కమిటీతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

బ్లాక్ మార్కెట్ ను పకడ్బందీగా నిరోధిస్తున్నాం

ప్రాధాన్యక్రమంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా

సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసేవారిపై చర్యలు

ప్రధాని మోదీకి తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా సాఫీగా సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రధాని నరేంద్రమోదీకి చెప్పారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో

మిగతా 2లో

## రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పదేళ్ల కాలంలోనూ మారని ఆర్థిక ఆరోగ్య సూచీ

- 2023--24 లోనూ ఏడో స్థానంలోనే తెలంగాణ
- 0.7 పాయింట్లు తగ్గి 44.3 స్కోరు సాధించిన రాష్ట్రం
- రెవెన్యూ సమీకరణ సూచీలో గణనీయమైన వృద్ధి
- నీతి ఆయోగ్ నివేదిక వెల్లడి



హైదరాబాద్: ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూక్తి కేవలం మనుషులకే కాదు వ్యవస్థలకు కూడా వర్తిస్తుంది. మనిషి ఎంత ఆరోగ్యంగా ఉంటే అంత ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉన్నట్టే..

మిగతా 2లో

## ఇరాన్ అణుక్షేత్రాలపై దాడి

భార జల కేంద్రంపై ఇజ్రాయెల్ బాంబులు


ఇజ్రాయెల్, గల్ఫ్‌పై ఇరాన్ ప్రతి దాడులు

మరో 10 రోజులు కాల్పుల విరమణ: ట్రంప్

ఇరాన్ కోరినందుకే పొడిగించినట్టు వెల్లడి

ఏప్రిల్ 6కల్లా హార్మూజ్ జలసంధిని తెరవాల్సిందే

లేదంటే ఇరాన్ చమురు క్షేత్రాలన్నీ బుగ్గేనని హెచ్చరిక



మిగతా 4లో

# జీవన్ రెడ్డి వాట్ నెక్స్ట్?!



ఉత్తర తెలంగాణ జిల్లాల్లో జీవన్ రెడ్డి ఎఫెక్ట్ ఎంత? అనే దానిపై చర్చ నడుస్తోంది. తీవ్ర అసంతృప్తి తో పాటు ఆవేదన నడుమ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ హై కమాండ్ బుజ్జగింపులకు ఆయన లొంగలేదు. తనకు ఆత్మ అభిమానమే ముఖ్యం అంటూ కాంగ్రెస్ పార్టీతో ఉన్న నాలుగు దశాబ్దాల బంధాన్ని తెంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ లేఖను జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపారు. తన పట్ల హై కమాండ్ తీరును తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**టిడిపి ద్వారా పొలిటికల్ ఎంట్రీ..**

తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి ఎమ్మెల్యే అయ్యారు జీవన్ రెడ్డి. నందమూరి తారక రామారావు తో విభేదించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అది మొదలు కాంగ్రెస్ భావజాలాన్ని, సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. అటువంటి నేతను కాంగ్రెస్ పక్కన పెట్టింది. గులాబీ పార్టీ నుంచి గెలిచిన సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్చుకుంది. ఆయనకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని జీవన్ రెడ్డి తట్టుకోలేక పోయారు. గత కొద్ది నెలలుగా తాను నరకం చూసినట్లు చెబుతున్నారు జీవన్ రెడ్డి. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ కు కారణం సీఎం రేవంత్ అని తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. అందుకే ముఖ్యమంత్రిని టార్గెట్ చేసి ప్రజల్లోకి వెళ్లాలని బలంగా నిశ్చయించుకున్నారు. కెసిఆర్ తో పాటు కేటీఆర్ కు కావాల్సింది ఇదే. పదునైన విమర్శనాస్త్రాలతో జీవన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

**రేవంత్ బృందం పై విమర్శలు..**

ప్రధానంగా రేవంత్ డబ్బులు ఇచ్చి ముఖ్యమంత్రి పదవి కొనుక్కున్నారన్న అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జీవన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కెసిఆర్ ప్రభుత్వంలో స్పీకర్ గా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డిని సలహాదారు పదవి ఇవ్వడాన్ని కూడా ఎండగట్టి అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీకి కనీస సేవలు అందించని వేం నరేందర్ రెడ్డి కి సలహాదారు పదవితో పాటు రాజ్యసభ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించడం ద్వారా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒక ఆలోచన తేవాలన్న కోణంలో ఆలోచిస్తున్నారు జీవన్ రెడ్డి. కేవలం కాంగ్రెస్ పాతతరం నేతల జోలికి పోకుండా.. రేవంత్ టీమును ఎండగట్టాలని జీవన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**ఆ దూకుడుకు కళ్లెం..**

రేవంత్ రెడ్డి దూకుడుకు కళ్లెం వేయాలని జీవన్ రెడ్డి ద్వారా కెసిఆర్ గట్టిగానే ప్లాన్ చేసినట్లు స్పష్టం అవుతోంది. తొక్కుకుంటూ పోతానంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యలను జీవన్ రెడ్డి ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఎంతమందిని తొక్కుకుంటూ పోతావు అంటూ ప్రశ్నిస్తున్నారు. దానం నాగేందర్ గులాబీ పార్టీ ఎమ్మెల్యేగా ఉండగా కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయించడం దేనికి సంకేతం అని నిలదీసినంత పని చేశారు. మహబూబ్నగర్ తో పాటు సికింద్రాబాద్ ఎంపీ స్థానాలు కాంగ్రెస్ ఓడిపోవడానికి రేవంత్ నిర్ణయాలే కారణం అని ఎండగట్టే ప్రయత్నం చేశారు. అయితే అన్నింటికీ మించి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన తర్వాత.. హై కమాండ్ తనను లైట్ తీసుకోవడం పైనే ఎక్కువగా ఆవేదనతో ఉన్నారు జీవన్ రెడ్డి. పార్టీకి కష్ట కాలంలో అండగా నిలబడితే.. తనను ఈ స్థాయిలో హై కమాండ్ పెట్టడం వెనుక రేవంత్ ఉన్నారన్నది జీవన్ రెడ్డి ఆగ్రహం. అందుకే జీవన్ రెడ్డి ఏకైక లక్ష్యం రేవంత్ ను అధికారం నుంచి దూరం చేయడం.

**స్పష్టమైన ప్రభావం**

జీవన్ రెడ్డి రాజీనామాతో ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో రాజకీయ సమీకరణలు మారే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఆ రెండు పార్లమెంటు స్థానాల్లో జీవన్ రెడ్డికి మంచి పట్టు ఉంది. వ్యక్తిగతంగాను మంచి పేరు ఉంది. అవినీతికి దూరంగా ఉంటారన్న గుర్తింపు కూడా ఉంది. కరీంనగర్ ఎంపీ స్థానానికి కేసీఆర్ పై పోటీ చేసి గట్టి పోటీ ఇచ్చారు జీవన్ రెడ్డి. 2014లో గులాబీ పార్టీ కరీంనగర్లో ఏకపక్షంగా గెలిచింది. కానీ జీవన్ రెడ్డి జగిత్యాల నుంచి గెలిచారు. అటు తరువాత ఉమ్మడి కరీంనగర్,మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచి జనం వాయిస్ గట్టిగానే వినిపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి పొలిటికల్ డామేజ్ ఖాయం. అన్నింటికీ మించి మంచి నాయకుడు కావడంతో ఆయన మాటలను ప్రజలు నమ్ముతారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భయం కూడా అదే. అయితే ఇప్పుడు ఆయన కాంగ్రెస్ కంటే రేవంత్ టార్గెట్ చేస్తారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.



# డిజైన్లలో లోపం వల్లే..

(మొదటి పేజీ తరువాయి)

కావాలని అనిల్ జైన ప్రశ్నించారు. ఐఐటీ–రూర్కీ చేసిన నమూనా అధ్యయనాలతో ముందుకెళ్లొచ్చు కదా ? అని అడిగారు. అనంతరం భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు పూర్తయ్యాయా? అని సీడబ్ల్యూపీఆర్ఎస్ అధికారులను ప్రశ్నించారు. బ్యారేజీలో ప్రతి వరుసలో మూడు బోర్ హోల్స్(రంధ్రాలు) వేసి వివరాలు తీసుకుంటున్నామని సీడబ్ల్యూపీఆర్ఎస్ బదులివ్వగా అభ్యంతరం వ్యక్తం చేశారు. లోపం ఎక్కడుందో అక్కడ రంధ్రం చేస్తే సరిపోతుందని, బ్యారేజీలన్నింట్లో ఎన్ని రంధ్రాలు వేస్తారని నిలదీశారు. మేడిగడ్డలో ఏడో బ్లాకులో కుంగినందునా... ఆ బ్లాకుతో పాటు బ్యారేజీకి ఎన్ని బ్లాకులు ఉంటే.. ఆయా బ్లాకుల్లో ఒక్క రంధ్రం చేస్తే సరిపోతుందని సూచించారు. అన్నారం, సుందిళ్లలో సీపేజీలు ఉన్న బ్లాకుల్లోనే రంధ్రాలు వేసి పరీక్షలు చేయాలని, మిగిలిన బ్లాకులు, స్తంభాల కింద రంధ్రాలు చేయవద్దని స్పష్టం చేశారు. ఎనడీఎస్ఏ నిపుణుల కమిటీ నివేదిక ప్రకారమే రంధ్రాలు వేసి పరీక్షలు చేస్తున్నామని అధికారులు చెప్పగా అనిల్ జైన్ అంగీకరించలేదు. లోపాలు ఉన్న ప్రాంతానికే పరిమితం కావాలని నిర్దేశించారు. ఒక్కో బ్యారేజీకి 70–100 రంధ్రాలు చేయడం ఎందుకని, ఇంకెంత కాలం డ్రిల్లింగ్ చేస్తారని? మండిపడ్డారు. నమూనా అధ్యయనాల కోసం ఐఐటీ రూర్కీతో సంప్రదింపులు జరపాలని స్పష్టం చేశారు. కాంక్రీట్ పటుత్వం సరిగ్గా ఉందా? లేదా? అని పరీక్షల నివేదికలు రావాల్సి ఉందని సీఈ సీడీవో బదులివ్వగా.. కాంక్రీట్ పటుత్వంలో లోపాల వల్ల కాదు.. డి జైనలలో లోపాలే బ్యారేజీల వైఫల్యానికి కారణమని అనిల్ జైన్ అన్నారు.

**నిరర్థకంగా బ్యారేజీలు**

కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను 2019 మే నెలలో ప్రారంభించారు. వరదల అనంతరం ఆ ఏడాది నవంబరులో గేట్లు మూసివేయగా బ్యారేజీల దిగువ భాగంలో రక్షణ వ్యవస్థలన్నీ చెల్లాచెదురయ్యాయి. ఆ తర్వాత 2020 ఫిబ్రవరి, మే నెలల్లో కూడా రక్షణ వ్యవస్థలన్నీ దెబ్బతిన్నాయి. ఈ లోపాలను సరిచేయకుండానే బ్యారేజీలు పూర్తయినట్లు కంప్లీషన సర్టిఫికెట్ ఇచ్చేయగా లోపాలు క్రమంగా పెరిగిపోయాయి. దీంతో 2023 అక్టోబరు 21నమేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు 1.256 మీటర్ల మేర కుంగింది. మేడిగడ్డ తీవ్రంగా దెబ్బతిందని, అన్నారంలోనూ తీవ్రవ అధికంగానే ఉందని, సుందిళ్లలో సీపేజీలకు గ్రౌటింగ్ చేస్తే సరిపోతుందని ఆ తర్వాత అధికారులు గుర్తించారు. 2022 జూలైలో వరదలకు కన్నెపల్లి(మేడిగడ్డ), సిరిపురం(అన్నారం) పంప్‌హౌస్‌లు నీట మునగ్గా, కన్నెపల్లి తీవ్రంగా దెబ్బతింది. దాంతో నాలుగేళ్లుగా పంపులు, రెండున్నరేళ్లుగా బ్యారేజీలు నిరర్థకంగా మారాయి. ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలు తరలిస్తూ నీటిని అందిస్తున్నారు.

# కల్యాణ వైభోగమే..

విశ్వక్సేన పూజ నిర్వహించారు. ఆపై వరుసగా పుణ్యాహవచనం, శ్రీయోద్వాహం, యో?రక్తాబంధనం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల సమయాన అభిజిత్ లగ్నంలో వధూవరులైన సీతారాముల తలలపై జీలకర్ర, బెల్లం ఉంచారు. 12:11 గంటల సమయంలో మాంగళ్యధారణ జరగగా ఆపై తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు. 12--40 గంటల సమయాన హారతి ఇవ్వడంతో కల్యాణ క్రతువు ముగిసింది. సీఎం సతీమణి గీతతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్కతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు.

**మహా సంకల్పం సమయంలో వచ్చిన సీఎం**

భద్రగిరి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి భూమి పూజ నిర్వహించే సమయాన కల్యాణ మండపం వద్ద వరపూజ కార్యక్రమం జరుగుతోంది. అందులో భాగంగా పాద ప్రక్షాళన, మధుపర్కం, నూతన వస్త్రాల సమర్పణ, ఆభరణాల అలంకరణ చేయాల్సి ఉంది. అయితే మధుపర్కం సమయానికి కూడా సీఎం కల్యాణ మండపం దగ్గరకు రాకపోవడంతో తదుపరి కార్యక్రమమైన మహా సంకల్పాన్ని ఉదయం 11--37 గంటలకు మొదలెట్టారు. కాగా సీఎం 11--41 గంటలకు కల్యాణ మండపం దగ్గరకు చేరుకున్నారు. అనంతరం 11--46 గంటలకు నూతన వస్త్రాలను సీఎం దంపతులతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు సమర్పించారు.

**గోత్రాలు అవే...**

కల్యాణం సందర్భంగా సీతారాముల గోత్రాల విషయంలో నెలకొన్న వివాదం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై కల్యాణం జరిపించే వైదికులు స్పందించారు. కన్యావరణం సందర్భంగా గోత్రాలు చెప్పే విషయంలో శ్రీరాముడికి నారాయణుడి గోత్రమైన అచ్యుత గోత్రాన్ని, సీతమ్మ వారికి లక్ష్మీదేవి గోత్రమైన సౌభాగ్య గోత్రాన్ని చెప్పారు. రామదాసు కాలం నుంచి ఇవే గోత్రాలు చెబుతున్నారని, ఇకపై కూడా ఇవే గోత్రాలను చదువుతామని, ఇందులో మార్పు ఉండబోదని స్పష్టం చేశారు.

**రూ.351 కోట్లతో అభివృద్ధి పనులు**

ఉదయం 10--45 గంటలకు సారపాకలోని హెలిప్యాడ్‌కు సీఎం చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా భద్రాచలం ఆలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత రూ.351 కోట్లతో చేపట్టే ఆలయ విస్తరణ, పునరుద్ధరణ, పుష్కరఘాట్ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన పనులకు భూమి పూజ నిర్వహించారు. వచ్చే పుష్కరాల నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా చెప్పారు. సీఎం రాక సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. నిలువ నీడ, మంచినీటి కోసం అల్లాడిపోయారు.

**నేడు పట్టాభిషేకానికి గవర్నర్**

కల్యాణం ముగిసిన మరుసటి రోజు భద్రాచలంలో శ్రీరాముడికి పట్టాభిషేకం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు శనివారం జరిగే వేడుకకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా ముఖ్యఅతిథిగా రానున్నారు.

# ఒకవైపు రేవంత్.. మరోవైపు కవిత.. మధ్యలో హరీష్ రావు!

(మొదటి పేజీ తరువాయి)

ఎవరో పోటీ చేయడం ఏంటి? నువ్వే పోటీ చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డికి సవాల్ చేశారు. తద్వారా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బిగిస్తుందని హరీష్ రావు అనుమానిస్తున్నారు.

**కొత్తగా కవిత రూపంలో ప్రత్యర్థి..**

మరోవైపు హరీష్ రావుకు కేవలం బయట రాజకీయ శత్రువులే కాదు. ఇంట్లో ఉన్న శత్రువులు కూడా ఇరకాటంలో పెడుతున్నారు. శ్రీరామనవమి నాడు తెలంగాణ ప్రజా జాగృతి పేరుతో కొత్త పార్టీ ప్రకటించనున్నారు కవిత. తన రాజకీయ ప్రస్థానాన్ని సిద్దిపేటను వేదికగా ఎంచుకోవాలని చూడడం చూస్తుంటే మాత్రం హరీష్ రావుకు ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది. సిద్దిపేట కెసిఆర్ రాజకీయ జన్మస్థలం. అందుకే ఆ వారసత్వం హక్కు తనకే ఉందని కవిత భావిస్తున్నారు. ఆమె గానీ అక్కడ పోటీ చేస్తే గులాబీ పార్టీ క్యాడర్ రెండుగా చీలడం ఖాయం. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు పోటీ చేస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి అంతిమంగా లాభం చేకూరుతుంది. అందుకే హరీష్ రావు సైతం భయపడుతున్నట్లు తెలుస్తోంది.

**మహిళా రిజర్వేషన్..**

నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం అయింది. మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తే సిద్ధిపేట వంటి కీలక స్థానాలు మహిళలకు కేటాయించే అవకాశం ఉంది. అదే జరిగితే హరీష్ రావు తన సొంత నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. దీనిని ఒక టర్నింగ్ పాయింట్ గా కవిత భావించే అవకాశం ఉంది. ఒకవేళ సిద్దిపేట మహిళా కోటాలోకి వెళ్తే తెలంగాణ ఆడబిడ్డగా అక్కడ కవిత పోటీ చేయడం అత్యంత సులభం కూడా. ఆమెకు అన్ని రకాల సమీకరణలు కలిసి వస్తాయి. తద్వారా కెసిఆర్ వారసత్వాన్ని సిద్దిపేటలో ఆమె అందుకోగలరు. దీంతో హరీష్ రావు పొలిటికల్ కెరీర్ కు ఒక రకమైన బ్రేక్ వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఒకవైపు రేవంత్.. మరోవైపు కవిత దెబ్బకు హరీష్ రావు విలవిలలాడి పోతున్నారు. పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరు పొందిన ఆయన.. ఇప్పుడు ట్రబుల్స్ లో పడ్డారు.

# పెట్రోలు, డీజిల్, గ్యాస్ సరఫరా సాఫీగా సాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పలు అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. అన్ని జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాల బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి, నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. ఆస్పత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు ప్రాధాన్యక్రమంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపుతున్నామన్నారు. ప్రతి బంక్‌లో స్టాక్ వినియోగంపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తున్నారని తెలిపారు. “తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుంది. ప్రస్తుతం 1,88,210 కిలో లీటర్ల నిల్వలు ఉన్నాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగించేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం” అని వివరించారు. బొగ్గు, చమురు, గ్యాస్‌పై ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, పునరుత్పాక విద్యుదుత్పత్తి పెంచుతున్నామని చెప్పారు. ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట?ట్రషన ఫీజు మినహాయించామన్నారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకో సిస్టమ్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని 1.20 లక్షలకుపైగా పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రో ఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఇక ముందు అన్నీ ఈవీ బస్సులనే వినియోగించనున్నామన్నారు.

# రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పదేళ్ల కాలంలోనూ మారని ఆర్థిక ఆరోగ్య సూచీ

రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్యం ఎంత మెరుగ్గా ఉంటే అంత ఎక్కువ కాలం పురోగతిలో పయనించేందుకు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు వీలవుతుంది. రాష్ట్రాలకు సంబంధించి అలాంటి ఆర్థిక ఆరోగ్య సూచీలను నీతి ఆయోగ్ ఇటీవల విడుదల చేసింది. ఆర్థిక ఆరోగ్య సూచిక--2026 పేరుతో 2023--24 ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో మార్కులతో కూడిన ర్యాంకులు ఇచ్చింది.ఒడిశా ఆర్థిక ఆరోగ్యం 73.1 స్కోరుతో అన్ని రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉండగా, కేవలం 12.4 స్కోరుతో పంజాబ్ చిట్టచివరి స్థానంలో నిలిచింది. ఇక తెలంగాణ 44.3 స్కోరుతో ఏడో స్థానంలో నిలవడం గమనార్హం. తెలంగాణ ఏర్పాటైన తర్వాత తొలి పదేళ్ల అనంతరం కూడా రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యంలో మార్పు ఏమీ రాలేదని స్పష్టమవుతోంది. 2014--15లో 45 పాయింట్ల స్కోరుతో ఏడో స్థానంలో నిలిచిన తెలంగాణ, పదేళ్ల తర్వాత 2023--24లోనూ ఏడో స్థానంలోనే నిలవడం గమనార్హం. నిజానికి అప్పుడు సాధించిన స్కోరు కంటే 0.7 పాయింట్లు తగ్గి 44.3 స్కోరుకే పరిమితం అయింది. అంతకుముందు 2021--22లో 34.8 స్కోరుతో తొమ్మిదో స్థానంలో ఉండగా, ఆ తర్వాత కొంత పుంజుకుని 2014--15 కల్లా ఏడో స్థానానికి చేరింది. ఖర్చులో నాణ్యత, రెవెన్యూ సమీకరణ, ఆర్థిక వివేచన, రుణసూచిక, రుణ స్థిరత్వం అనే ఐదు అంశాల ఆధారంగా ఈ ఆరోగ్య సూచీని లెక్కకట్టిన నీతి ఆయోగ్.. దేశంలోని 18 పెద్ద రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలకు వేర్వేరుగా ర్యాంకులు ఇచ?చంది. మొత్తం ఖర్చులో అభివృద్ధి వ్యయం, జీఎస్‌డీపీలో మూల ధన వ్యయం ఆధారంగా ఖర్చులో నాణ్యత నిర్ధారించింది.జీఎస్‌డీపీలో రాష్ట్ర సొంత రాబడులు, మొత్తం ఖర్చులో సొంత రెవెన్యూ ఆధారంగా రెవెన్యూ సమీకరణను పరిశీలించింది. జీఎస్‌డీపీతో పోలిస్తే స్థూల ద్రవ్యలోటు, రెవెన్యూలోటు ఆధారంగా ఆర్థిక వివేచన, రెవెన్యూ రాబడుల్లో వడ్డీల చెల్లింపులు, జీఎస్‌డీపీతో పోలిస్తే మొత్తం అప్పుల ఆధారంగా రుణ సూచిక, జీఎస్‌డీపీ వృద్ధి, అప్పులకు వడ్డీల చెల్లింపులో పెరుగుదల ఆధారంగా రుణ స్థిరత్వం.. అంశాల్లో స్కోరు నమోదు చేసింది.

దేశంలోని 18 పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే ఖర్చులో నాణ్యత విషయంలో గత పదేళ్ల కాలంలో కొంత మెరుగుదల నమోదైంది. 2014--15లో ఈ సూచీకి సంబంధించి 55.3 స్కోరు సాధించిన రాష్ట్రం ఆ తర్వాత వరుసగా దిగజారింది. 42.0 (2018--19), 39.4 (2021--22), 36.9 (2022--23) స్కోర్లు నమోదు చేసింది. కానీ 2023--24కు వచ్చేసరికి ఖర్చులో నాణ్యత విషయంలో అత్యధికంగా 57.1 స్కోరు సాధించగలిగింది.

రెవెన్యూ సమీకరణ సూచీలో తెలంగాణ గణనీయమైన వృద్ధి సాధించిందని నీతి ఆయోగ్ గణాంకాలు చెబుతున్నాయి. 2014--15లో వనరుల సమీకరణ అంశంలో 50.7 మాత్రమే స్కోరు సాధించిన రాష్ట్రం.. ఆ తర్వాత వరుసగా 54.1, 59.7 స్కోర్లు సాధించింది. ఇక 2022--23లో ఏకంగా 75.2 స్కోరుతో దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. కానీ 2023--24కు వచ్చేసరికి కొంత దిగజారి 60.8 స్కోరు సాధించి మూడో స్థానంతో సరిపెట్టుకుంది.

ఆర్థిక వివేచన అంశంలోనూ తొలి పదేళ్ల కాలంలో తెలంగాణ ఒడిదుడుకులను ఎదుర్కొంది. రాష్ట్రం ఏర్పాటైన 2014--15లో 29.4 స్కోరుతో 10వ స్థానంలో నిలిచిన రాష్ట్రం ఆ తర్వాత మరింత దిగజారింది. 22.5 స్కోరుతో 2019--20లో 10వ స్థానం, 21.6 స్కోరుతో 2021--22లో మళ్లీ 10వ స్థానంలోనే ఉంది. అయితే 2022--23లో 40.8 స్కోరుతో 9వ స్థానానికి చేరింది. అలాగే 2023--24లోనూ 30 స్కోరుతో మళ్లీ తొమ్మిదో స్థానాన్ని నిలబెట్టుకుంది. రుణసూచిక విషయంలో రాష్ట్రం ఏర్పాటైన 2014--15లో 83.7 స్కోరుతో నాలుగో స్థానంలో ఉన్న తెలంగాణ.. ఆ తర్వాత 2019--20 నాటికి 63.4 స్కోరుతో ఎనిమిదో స్థానానికి దిగజారింది.




# చౌటుప్పల్ లో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

## పట్టువస్త్రాలు సమర్పించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు

**చౌటుప్పల్, మార్చి 27, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీరామనవమి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. శ్రీ సీతారామ సమేత లక్ష్మణ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులుకు మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ దంపతులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులకు పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకల పాలకవర్గ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారామ కళ్యాణ వైభోగాన్ని కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణ మండపానికి తరలివచ్చారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కనులార వీక్షించి భక్తజనం పులకించింది. ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రధాన రహదారి నుంచి కళ్యాణ మండపం వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు, దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ గ్రామంలో ప్రజల మన్ననలు పొందిన రామాంజనేయ యుద్ధంనాటిక

**క్రైమ్ మిర్రర్, పాలకీడు** పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గురువారం రాత్రి 8 గంటలకు తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర కళా నాట్య మండలి వారిచే సీనియర్ కళాకారులతో పాలకీడు మండల పౌరాణిక కళాకారుల సంఘం అధ్యక్షుడు షేక్ ముస్తఫా దర్శకత్వంలో శ్రీ రామాంజనేయ యుద్ధం పూర్తి నాటకం గొప్ప ఉచిత పౌరాణిక నాటకం రాత్రి ప్రదర్శించారు. ఈ నాటికను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యన్ వి సుబ్బారావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించి పోతున్న కళలను మళ్ళీ ఈనాడు బ్రతికిస్తున్నందుకు కళాకారులందరికీ నా కృతజ్ఞతలని నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇట్టి నాటికను చూడటానికి చుట్టు ప్రక్కల ఉన్న కళాకారులు కళాభిమానులు కలపోషకులు తెలంగాణ రాష్ట్ర కళాకారులే కాకుండా ఆంధ్రప్రదేశ్ నుండి కూడా పెద్ద ఎత్తున హాజరై నాటికను తిలకించారు. ముఖ్యంగా ఈ నాటకంలో వారు సీనులో శ్రీ రాముడుగా నటించిన జాన్ పహాడ్ గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా ఆంజనేయుడు పాత్ర పోషించిన ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కొడవతి రామ కోటయ్య యుద్ధ సీను అందరిని




అలరించింది. ఇట్టి నాటికలోని పాత్రధారులు తాయ సైదులు, యడ్లపల్లి శ్రీనివాస్ చౌదరి, రూపావత్ వెంకట్రామ్, బొమ్మకంటి నాగరాజు, పిట్టల శ్రీను, పేరూరి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివరామ ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## సర్పంచ్ రమాదేవి నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు

మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ క్షేత్రాలయంలో శ్రీరామనవమి వేడుకలు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..బ్యాండ్ చప్పుల,అర్చకుల వేద మంత్రోచారణల మద్యలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కళ్యాణం



తదనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సర్పంచ్ చేపట్టారు.గ్రామస్థులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు...సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు మాట్లాడుతూ... మునుగోడు శివ రామాలయం చాన పవర్ ఫుల్ అని. ఇదే ఆలయములో శ్రీ సీతారామచంద్రస్వామి వార్లు కొలువై ఉండడం మన గ్రామ ప్రజల అదృష్టం అన్నారు..రామయ్య కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు..గ్రామస్థులు,ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,భక్తులు పాల్గొన్నారు..

# గ్యాస్ కొరత లేదు ప్రజలు ఇబ్బందులు పడ వద్దు

## కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస్ కొరత రానివ్వదు

### కోదాడ లో గ్యాస్ గోడౌన్ సందర్శించిన బీజేపీ సూర్యా పేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లే బోయిన వెంకటేష్ బాబు.

కోదాడ మార్చి 27 క్రైమ్ మిర్రర్ కోదాడ, : నియోజకవర్గంలో ఎటువంటి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఇంధనాల కొరత లేదని బీజేపీ సూర్యా పేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెబోయిన వెంకటేష్ బాబు అన్నారు. శుక్రవారం కోదాడ



పట్టణం లోని గ్యాస్ ఏజెన్సీ గోదాము వద్ద పంపిణీతీరును బిజెపి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్యాస్ కొరత లేకుండా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. గ్యాస్ లోడ్ లు వస్తున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజు గ్యాస్ లోడ్ వస్తుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న 15 రోజులకు సిలిండర్ అందుతుందన్నా రు.కొందరు బ్లాక్ మార్కెట్ కోసం కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పెట్రోల్ డీజిల్ కొరత లేదని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు ప్రజలు నమ్మ వద్దన్నారు. ప్రజలకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. గ్యాస్, డీజిల్,పెట్రోల్ సరఫరా పై బీజేపీ రాష్ట్ర నాయకత్వం కేంద్రంతో నిత్యం సంప్ర దిస్తుందన్నారు.గ్యాస్ అధిక ధరకు విక్రయించిన, కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నించిన బీజేపీ పక్షాన అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్య కర్తలు ఉన్నారు.



# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు....

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో శ్రీ రామ నవమి పండుగ పురస్కరించుకొని ఆంఫి థియేటర్ లో నిర్మల నృత్యనికేతన్ గువులు శ్రీమతి నిర్మల విశ్వేశ్వర్ రావు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో తాండవ నృత్యకారి, అదిగో అల్లదిగో, పలుకే బాణాగ్రమయిన, మూషిక వాహన, సిఖత నవ్వులవాడు, ఇదిగో భద్రాద్రి, గంధముపూయరుగా, వేడుకుందామా, గీతం, పుష్పాంజలి, బ్రోచేవారెవరురా, పంచాక్షరీ, మొదలైన అంశాలను దిశిత, ద్రువిక, నందిని, నిత్య, యోజిత, అన్విత, తరిని, ఆరాధ్య, శరణ్య, పూర్విత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# వెల్లివిరిసిన దాతృత్వం...

## నిరుపేద కుటుంబానికి శాశ్వత గృహ నిర్మాణం

## మానవత్వం చాటుకున్న ఆదినారాయణ పద్మావతి దంపతులు




**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్:** మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో మానవత్వం వెల్లువిరిసింది. మల్ రెడ్డి ఆదినారాయణ పద్మావతి దంపతులు ఆ గ్రామంలోని నిరుపేద వృద్ధ కుటుంబం అయిన పగిడి సైదులు, సోమమ్మ దంపతులు ఇల్లు లేక ఏళ్ల తరబడి గుడిసెలోనే జీవనం సాగిస్తున్న వైనాన్ని చూసి చెలించిపోయారు. వారి జీవన విధానాన్ని మెరుగుపరచడం కోసం వారికి పక్కా గృహాన్ని నిర్మించి వారి మనవడు మల్రెడ్డి నియాన్ష్ రెడ్డి జన్మదినశీ సందర్భంగా అందించడం జరిగింది. పెదవీడు గ్రామ పెద్దలు సమక్షంలో పగిడి సైదులు కుటుంబం నూతన గృహప్రవేశం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ మల్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి దాతృత్వాన్ని ప్రశంసిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో మరింత మంది నిరు పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదవీడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి , గ్రామ సర్పంచ్ అమరారపు వెంకటేశ్వర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవాలయంలో కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ వేడుక

### ముఖ్యఅతిథిగా పాల్గొని తలంబ్రాలు సమర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులు

**ఎల్బీనగర్ మార్చ్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయంలో సంప్రదాయంగా



కొనసాగుతున్న, ఆనవాయితీ ప్రకారం ఎల్ బీ నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులతో స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేకు కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సాదరంగా ఆహ్వానం పలికారు.



శ్రీరామనవమి సందర్భంగా జిహెచ్ఎంసి 60వ డివిజన్ లోని తిరుమలానగర్ కాలనీ హరిహర క్షేత్రం వద్ద నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని సతీ సమేతంగా నిర్వహించిన మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# చిట్కుల్‌లో వెలిసిన "నీలం రాముడు" భక్తి పారవశ్యంలో భక్తజనం

- శ్రీరామ నామస్మరణతో మార్మోగిన చిట్కుల్, జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన వేడుకలు
- సొంత నిధులతో రామాలయం నిర్మించి ఆదర్శంగా నిలిచిన నీలం మధు
- గ్రామాభివృద్ధికి నీలం మధు సేవలు ప్రశంసనీయం
- భక్తులకు అంకితమైన సేవా భావం
- సీతారాముల కళ్యాణం ప్రత్యేకం శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణ మహోత్సవం
- కళ్లకు కట్టినట్లు జరిగిన దివ్య కళ్యాణం, భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పవిత్ర క్రతువు
- సింగర్ భవాని పాటలతో ఉత్సాహభరిత వాతావరణం
- ఆట పాటలతో అలరించిన సాంస్కృతిక వేడుకలు
- కోలాటం తో ప్రేక్షకులను ఆకట్టుకున్న నీలం మధు దంపతులు
- గ్రామస్తులు, అభిమానులతో కిటకిటలాడిన ప్రాంగణం
- భక్తి ఉత్సాహంతో నిండిన శ్రీరామ నవమి వేడుకలు
- వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం, అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- రంగురంగుల అలంకరణలతో మెరిసిన ఆలయం
- దీపాలతో ప్రకాశించిన పుణ్యక్షేత్రం
- భక్తి, ఆనందం కలగలిసిన శ్రీరామ నవమి సంబరాలు
- గ్రామంలో ఆధ్యాత్మిక వెలుగులు నింపిన వేడుకలు
- జ్ఞాపకాలలో నిలిచిపోయేలా జరిగిన మహోత్సవం







**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 27::** పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ జీటీఎన్ కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. సొంత నిధులతో రామాలయం నిర్మించి ఆదర్శంగా నిలిచిన నీలం మధు ముదిరాజ్, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు ప్రశంసనీయం. గత ఐదు రోజులుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు. జలధివాసం, ధాన్యాధివాసం వంటి క్రతువులతో పాటు లోక కల్యాణం కోసం హోమాలు, యజ్ఞయాగాలు నిర్వహించడంతో గ్రామం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. అనంతరం మహా కుంభాభిషేకంతో ఆలయాన్ని భక్తుల దర్శనార్థం సిద్ధం చేశారు. శ్రీరామనవమి రోజున అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. నీలం మధు దంపతులు తమ స్వగృహం నుంచి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి సమర్పించి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ దివ్య కళ్యాణం భక్తులకు కనువిందు చేసింది. వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం "జై శ్రీరామ్" నినాదాలతో ప్రాంగణాన్ని మార్మోగించారు. రంగురంగుల అలంకరణలతో ఆలయం మెరిసిపోగా, దీపాలతో ప్రకాశించిన పుణ్యక్షేత్రం భక్తి, ఆనందంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంగీత విభావరిలో సింగర్ భవాని పాటలు ఉత్సాహాన్ని నింపాయి. ఆటపాటలతో సాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. భక్తి గీతాలకు మహిళలతో కలిసి నీలం మధు దంపతులు కోలాటం ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులకు ముత్యాలు పంచడం, అన్నదానం నిర్వహించడం జరిగింది. జీటీఎన్ కాలనీ వాసులు నీలం మధు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని, సీతారాముల కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్, బడంగ్ పేట్, నాదర్ గుల్ డివిజన్ లలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ దేవతల గుట్ట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు బాలింగని జంగయ్య, నిరుడు శ్రీరాములు, తుళ్ళ నరహరి గౌడ్, టేకుల సుధాకర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, పగడాల ఉమేష్, భాస్కర్ రెడ్డి, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కృష్ణ రెడ్డి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా బెల్ట్ షాపులపై దాడి చేసిన వనస్థలిపురం పోలీసులు

### 40 లీటర్ల మద్యం, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నాము

### వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు



**ఎల్బీనగర్ మార్చ్ 27, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శ్రీరామనవమి సందర్భంగా వైన్స్ షాప్స్ తెరవకూడదు అని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కూడా, ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంగిస్తూ వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆటోనగర్ లో ఇద్దరు ప్రమోద్ కుమార్, మల్లయ్య, ఇందిరానగర్ లో ఒక్కరు ఎల్లమ్మ, డబల్ బెడ్రూమ్ లో ఒక్కరు శ్రీనివాస్, ఇంజాపూర్ లో ఇద్దరు విజయ్, చంద్రమోహన్ వీళ్లు వారి ఇంటివద్ద లిక్కర్ అమ్ముతుండగా సబ్ ఇన్స్పెక్టర్లు గిరిష్, నాగరాజు, అనిల్ మరియు వారి టీమ్స్ ద్వారా పట్టుకున్నాము అని వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవిబాబు తెలియజేశారు.మందు బాటిల్స్ మరియు బీర్లు మొత్తం 40 లీటర్లు స్వాధీనం చేసుకున్నాము అని వీరి అరుగురి పైన కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని అని ఇన్స్పెక్టర్ రవిబాబు తెలిపారు.



## రామాలయంలో కమనీయం రాములోరి కళ్యాణం

మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:మునుగోడు మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..ఉదయం తోరణ అలంకరణ గణపతి పూజతో పూజ కార్యక్రమం ఆలయ అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ ప్రారంభించారు.. సీతారామచంద్రస్వామి మూలమంత్ర హోమం ద్వజారోహణ గరుడ ముద్ద కార్యక్రమం నిర్వహించారు.. అభిజిత్ లగ్న పుష్కరాంశ ముహూర్తమున శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం బ్యాండ్ మేళాల వేద మంత్రాల మధ్యలో వైభవంగా నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రాంగణం జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగింది...భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్ల కళ్యాణం తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వేడుకలకు సహకరించిన దాతలను శాలువాలతో సన్మానించారు...భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..






ఎల్బీనగర్ శివాలయ గోశాల నుండి బాలాపూర్ లోని దేవతల గుట్ట వరకు నిర్వహించిన శ్రీరామ నవమి శోభయాత్రలో పాల్గొన్న రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో మజ్జిగ పంపిణీ చేసిన సంస్థాన్ స్నేహ యూత్ 95 - 96 ఎస్ ఎస్ సి బ్యాచ్



సంస్థాన్ నారాయణపురం,మార్చి 27(క్రైమ్ మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా..... సంస్థాన్ స్నేహ యూత్ 95 - 96 ౦౦ఎ బ్యాచ్ ఆద్వర్యంలో "మజ్జిగ పంపిణీ"కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో సంస్థాన్ స్నేహ యూత్ సభ్యులు గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగుస్వామి, అధ్యక్షులు ఎండి అజహర్, పాక సత్యనారాయణ, పోలోజు మధుసూదన్ చారి, మందుగుల శ్రీనివాస్, మేకని మల్లేష్, రేవనపల్లి యాదగిరి, చిలువేరు జంగయ్య, ఇడుకుళ్ళ మధు, అలిసేరు జంగయ్య, బండ్ల మల్లేష్, ఏలే అశోక్, గోశిక కుమార రస్వామి, రాసాల యాదయ్య, ఏపూరి సతీష్, ఉప్పల కృష్ణ, రాపర్తి కరుణాకర్, కదారి మల్లేష్, రేవనపల్లి బుగ్గరాములు, కట్ట మల్లేష్, ధరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. "మజ్జిగ పంపిణీ" కార్యక్రమానికి సహకరించిన మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.


ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# గొంతు ఎండుతోంది.. అధికారులు మొద్దునిద్ర వీడండి

## గడియ గౌరారంలో నీటి కటకట.!

**చింతపల్లి (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ స్వచ్ఛమైన నీటిని అందిస్తామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా మారింది. నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం, గడియ గౌరారం గ్రామంలో, గత నాలుగు రోజులుగా తాగునీరు అందక ప్రజలు అల్లాడిపోతున్నారు.గ్రామంలో సుమారు 3000 మంది జనాభా నివసిస్తున్నారు. ఇంత పెద్ద జనాభా ఉన్న గ్రామానికి, ప్రస్తుతం ఉన్న నీటి వనరులు ఏమాత్రం సరిపోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గత నాలుగు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో, గ్రామస్తులు అధికారులను నిలదీయగా మోటార్లు చెడిపోయాయనే, పాత సాకును చెబుతూ కాలయాపన చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ తీవ్రమైన ఎండల నేపథ్యంలో, నీటి సరఫరా నిలిచిపోవడంతో గొంతు ఎండిపోతోందని, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నిల్వ సామర్థ్యం లేకపోవడం, 3000 జనాభా ఉన్న ఈ గ్రామానికి, కనీసం లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ అవసరమని, కానీ అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో, నీటి కొరత శాశ్వత సమస్యగా మారుతుందని చెబుతున్నారు. మోటార్లు రిపేరు చేయించడంలో గానీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో గానీ, అధికారులు తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగు రోజులుగా చుక్క నీరు రావడం లేదని, అధికారులు మాత్రం మోటార్లు రిపేర్ అని చెప్తూ, చేతులు దులుపుకుంటున్నారని, నీరు రాకపోతే ప్రభుత్వ కార్యాలయాల ముందే ధర్నా చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ?తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, గడియ గౌరారం గ్రామంలో పాడైన మోటార్లను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు చేయించాలని, గ్రామ జనాభాకు అనుగుణంగా, లక్ష లీటర్ల ట్యాంకు మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల అలసత్వం వీడి, ప్రజల దాహం తీర్చకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని గ్రామస్తులు అంటున్నారు.




# మార్కండేయ నగర్‌లో కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ఆధ్యాత్మికతకు నిలయమైన కాటేదాన్ డివిజన్ మార్కండేయ నగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. శుక్రవారం లోక కల్యాణార్థం నిర్వహించిన ఈ దివ్య క్రతువులో భక్తిపారవశ్యం వెల్లివిరిసింది. వేద మంత్రోచ్చారణల నడుమ మంగళవాయిద్యాల చప్పుళ్లతో సీతారాముల కల్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాములవారి (వరుడి) తరపున పగిడిమర్రి సూర్యనారాయణ - ఉమాదేవి దంపతులు కల్యాణ కర్తలుగా వ్యవహరించగా, సీతాదేవి (వరుని ) తరపున మేడిపల్లి నవీన్ కుమార్ - వరలక్ష్మి సంప్రదాయం తప్పకుండా అన్ని పూజా కార్యక్రమాలను చేశారు. కల్యాణం అనంతరం భక్తులకి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించడానికి తరలి రావడంతో ఆలయ పరిసరాలు జనసందోహంగా మారాయి. ఈ కార్యక్రమం మార్కండేయ నగర్ లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపడమే కాకుండా, ప్రజల మధ్య ఐక్యతను చాటిందని చెప్పాలి. తిరిగి సాయంత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం నుండి సీతారాముల పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. మార్కండేయ నగర్ పురవీధులలో జైశ్రీరామ్.. జైశ్రీరామ్... రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి... అనే భక్తుల నినాదానాలు మారుమ్రోగాయి. భజనలు చేస్తూ పల్లకి సేవ నిర్వహించారు. శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, ఏర్వ సత్యనారాయణ, గద్దె యాదగిరిలు తదితరులు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ స్థానికులు శిరం దాస్ నరేందర్, వర్కల చందు, క్షైరం కొండ శంకర్, తిరునగర్ గోపాల్, తిరునగర్ లక్ష్మణ్, ముషం నరేష్ సేవలందించారు. ఈ కార్యక్రమంలో నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్ కుమార్, పిస్కె భాస్కర్, యాదగిరి భాస్కర్, మధు గౌడ్, మహేష్ గౌడ్, బనానోల శివ, కుకుడాల యూగేందర్, శివ, పిస్కె అంబదాస్, గుత్తి పాండు, శ్రీరాందాస్ ప్రభాకర్, ఇస్నాగారి అనీల్ కుమార్, బాస కృష్ణ, సంతోష్, మహిళా మణులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





## గుడిబండ లో కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం.

### శ్రీ సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**కోదాడ మార్చి 27 క్రైమ్ మిర్రర్:** కోదాడ: శ్రీ సీతారాముల ఆశీస్సులతో గుడిబండ గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య దేవాలయం చైర్మన్ ఎరగని లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో శాంతి సామరస్యాలు పెంపొందుతాయన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి ధన్యులం అయ్యాం అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ దర్శన భాగ్యం కల్పించిన అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు.గుడిబండ గ్రామ ప్రజలకు శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఈర్ల జయసింహారెడ్డి, ఓరుగంటి రామకృష్ణ ఇతర నాయకులు భక్తులు పాల్గొన్నారు

## సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవశీ లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

### ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,పాలకవర్గశీ






**సంస్థాన్ నారాయణపురం, మార్చి 27(క్రైమ్ మిర్రర్)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం స్థానిక చౌరస్తాలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం కనుల పండగగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిదంపతులు, గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు నెంబర్లు బలుగూరి శివ సాగర్, పందుల యాదగిరి గౌడ్, సింగం బిక్షపతి, సురపల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కర్ చారి, సభావత్ రఘు నాయక్, నీళ్ళ అనిత శంకర్ ముదిరాజ్, చింతల శైలజ సత్యనారాయణ ముదిరాజ్, సింగపంగ ప్రశాంతి రమేష్ దేవాలయం అధ్యక్షులు వడ్డేపల్లి రాములు సాగర్, కమిటీ సభ్యులు, వివిధ పార్టీ ల నాయకులు,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో అమరేందర్ రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) శ్రీరామనవమి సందర్భంగా బాలాపూర్ లోని హనుమాన్ దేవాలయంలో మరియు వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం, మరియు దేవతల గుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారామ కళ్యాణంలో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ వంగేటి మధుసూదన్ రెడ్డి, చలపతి రెడ్డి, సంరెడ్డి, నారాయణరెడ్డి బద్దం మల్లారెడ్డి, రామస్వామి ఆంజనేయులు, వేణుగోపాలస్వామి చైర్మన్ కృష్ణారెడ్డి, ఆంజనేయులు దేవతలగుట్ట హనుమాన్ చైర్మన్ సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



## సింగారం గ్రామంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

### దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం





**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** పాలకీడు మండలం మూసి ఒడ్డు సింగారం గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలను శుక్రవారం గ్రామస్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు గ్రామస్తులందరూ తరలివచ్చారు. అనంతరం నిర్వహించి అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు, మహిళలు, యువత చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు మట్టి తరలింపు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామం నుంచి గత పది రోజుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లారీల ద్వారా చెరువు మట్టిని తరలిస్తున్న రెండు లారీలను తెల్లవారుజామున ఆత్మకూరు(ఎం)గ్రామస్తులు పట్టివేసినారు.



## మైలార్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి కళ్యాణం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** కాటేదాన్ డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, పూజలు, మంత్రోచ్చారణల మధ్య కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు..

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 27(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ సీతారామచంద్రుల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు అనంతరం శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి , నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వడ్డేపల్లి రాములు సాగర్ , కమిటీ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



# రెండవ భద్రాద్రిగా పిలవబడే తమ్మర బండపాలెంలో కన్నుల పండగగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం

## కనులారా తిలకించిన భక్త మహా జనులు



**కోదాడ, మార్చి 27 (క్రైమ్ మిర్రర్):** కోదాడ: శ్రీరామనవమి సందర్భంగా పట్టణ పరిధిలో తమ్మర లో రెండో భద్రాద్రిగా విరాజిల్లుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం ఆలయ చైర్మన్ బత్తినేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో బాజా భజంత్రీలతో శ్రీ సీతారామ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేలాదిమంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాముల వారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణానికి తిలకించడానికి వచ్చిన భక్తులకు భక్తులు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం, మజ్జిగ, పులిహోర, పంపిణీ చేశారు. ప్రత్యేకంగా తయారుచేసిన పానకం ప్రజల దాహార్తిని తీర్చింది. వేల సంఖ్యలో వచ్చిన భక్తులకు అనంతరం అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## సీతారాముల కళ్యాణం సందర్భంగా ఉత్తమ పోషకులు మురారిశెట్టి కిషన్ -జ్యోతి దంపతులను సన్మానించిన బిజెపి మండల పార్టీ

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో సన్మానం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామలింగేశ్వర దేవాలయంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా ఉత్తమ పోషకులు మురారిశెట్టి కిషన్ - జ్యోతి దంపతులను సన్మానించిన బిజెపి నాయకులు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,బిజెపి నాయకులు ఎలగందుల శీను,లోడి వెంకటయ్య,పైల ప్రశాంత్, బబ్బూరి శివలింగం గౌడ్, బండారు సాయి,తదితరులు పాల్గొన్నారు.

## దోమలతో దోస్తీ ఇకపై స్వస్తి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం డ్రైడే ఫ్రైడే సందర్భంగా ఆత్మకూరు గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల మందు స్ప్రే చేయించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈదోమలను తరిమికొట్టే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూడడం ద్వారా దోమల పెరుగుదలను నియంత్రించడంలో గ్రామ పంచాయతీ పాలకమండలికి సిబ్బందికి సహకరించవలసిందిగా కోరుతున్నామని గ్రామ పంచాయతీ పాలకవర్గం కోరుతున్నారు.



## పశువుల సంత పునరుద్ధరణ కోసం మంటితో చదును చేయిస్తున్న గ్రామ పంచాయతీ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో అంగడి కొన్ని నెలల క్రితం నుంచి పశువుల సంత నిలిచిపోయిన విషయం తెలిసిందే. దానిని పూర్వ వైభవానికి తీసుకురావాలనే ఉద్దేశంతో శుక్రవారం రోజు అంగడి ప్రాంతాన్ని మొత్తం మట్టితో చదును చేయడం జరిగింది.తేదీ 28-03-2026 ఉదయం 10:30 గంటలకు ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 01-04-2026 నుండి 31-03-2027 వరకు నిర్వహించబడే అంగడి బహిరంగ వేలంపాటకు సంబంధించిన డిపాజిట్ డబ్బులు స్వీకరించబడును. మధ్యాహ్నం 1:00 గంటలకు ఆత్మకూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగడి బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కాబట్టి మండలంలో ఉన్న ఆశావాహులు, వ్యాపారులు మరియు ఆసక్తి గల వ్యక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అంగడిని కైవసం చేసుకోవాల్సిందిగా వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామని ఆత్మకూరు గ్రామ పంచాయతీ పాలకవర్గం తెలిపారు.

## అమ్మగూడెంలో వైభవంగా సీతారాముల కళ్యాణం

### గ్రామ సర్పంచ్ పొట్ట లక్ష్మి చంద్రశేఖర్ వాసంశెట్టి వేణు ఆధ్వర్యంలో అన్నదానం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మార్చి 27:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని అమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో శుక్రవారం సీతారాముల కళ్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు సుంకర శ్రీను అడపాల పెంటయ్య కళ్యాణి కీర్తి ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సత్యం రాము మాధవరావు అంజమ్మ రవి శంకర్ బ్రహ్మం సత్యం రామారావు విజయ తదితరులు పాల్గొన్నారు.



## రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా 19 కి.మీ పాదయాత్ర

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 27::** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఆవుల రాజిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చార్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా పాదయాత్ర నిర్వహించారు. హత్నూరలోని సంజీవని హనుమాన్ దేవాలయం నుంచి నర్సాపూర్ చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయం వరకు సుమారు 19 కిలోమీటర్ల మేర భక్తి శ్రద్ధలతో ఈ పాదయాత్ర చేపట్టారు. మార్గమధ్యంలో భక్తులు, స్థానికులు పాల్గొని జైశ్రీరామ్ నినాదాలతో ఉత్సాహాన్ని నింపారు. పాదయాత్ర అనంతరం చార్ల ఆంజనేయులు మాట్లాడుతూ... దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాజిరెడ్డి ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ప్రార్థించామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి, అసెంబ్లీలో ప్రజల గళంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చార్ల సందీప్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు కిషోర్ నాయక్, సునీల్ యాదవ్, వేణు, అర్జున్, ప్రవీణ్, దీనకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం





**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** శ్రీరామనవమి సందర్భంగా రెండవ భద్రాద్రిగా పేరుందిన మండల పరిధిలోని మిర్యాల రామాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవానికి గ్రామ పంచాయతీ,ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించారు.గుడి చైర్మన్ మన్నెం పరమేష్ ఆహ్వానం మేరకు సీతారాముల వారి ఎదుర్కోలు, పట్టు వస్త్రాల, తలంబ్రాల సమర్పణ, కళ్యాణోత్సవం కార్యక్రమాలలో ముఖ్య అతిథిలు గా పాల్గొన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, నూతనకల్ ఎస్సై రావుల నాగరాజు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించగా, గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.కళ్యాణ మహోత్సవంలో పండితులు వేద మంత్రాల నడుమ కార్యక్రమాన్ని నిర్వహించగా, మహిళలు మంగళహారతులు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ మన్నెం పరమేష్, డైరెక్టర్లు, జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్, గోరుగంటి రామచంద్రరావు, ఇరుగు కిరణ్, మెంచు అశోక్, దశరథ,వేల్పుల వెంకట మల్లు, రఘు ,ఉదయ్, కిరణ్, రమేష్ ,నరేష్, వెంకన్న , నగేష్ , నాయకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపహాడు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో శుక్రవారం రోజు గ్రామస్తులు అందరి చేయూతతో శ్రీ సీతారాముల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామములో పాత గ్రామ పంచాయతీ వద్ద సీతారాముల కళ్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీతారాముల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా,సర్పంచ్ చిన్నం బీరప్ప, ఉప సర్పంచ్ మరియాల స్వరాజ్యలక్ష్మి,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,గ్రామంలో ఉన్నటువంటి వివిధ పార్టీల అధ్యక్షులు,గ్రామంలో ఉన్న కుల మతాలకు అతీతంగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించారు.



# లింగరాజుపల్లి గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాణం



**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు (ఎం), మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలింగరాజుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి,గ్రామ పెద్దల సమక్షంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.లోక కల్యాణం కోసం అవతరించిన శ్రీరామచంద్రుని జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్థులందరూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.ఆధ్యాత్మిక శోభతో ఆలయాలు ఉదయం నుండే స్థానిక శ్రీ సీతారామస్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారికి తెల్లవారుజామునే సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు.కనుల పండువగా సీతారాముల కల్యాణం మధ్యాహ్నం అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు భక్తులు సమర్పించిన ముత్యాల తలంబ్రాలతో స్వామివారి కల్యాణం కనుల పండువగా సాగింది. మంగళవాయిద్యాలు సన్నాయి మేళాలు,వేద మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ వేడుకను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు భారీగా తరలివచ్చారు.ప్రసాద వితరణ కల్యాణం అనంతరం భక్తులకు శ్రీరామనవమి ప్రత్యేక పానకం, వడపప్పు పంపిణీ చేశారు. పలువురు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.శోభాయాత్ర సాయంత్రం వేళ స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగించారు. భజన బృందాల కీర్తనలు, కోలాట ప్రదర్శనల మధ్య శోభాయాత్ర పురవీధుల్లో వైభవంగా సాగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# ఖమ్మం నగరంలో.. వాడవాడనా ..
# రాములోరి కళ్యాణ మహోత్సవం


శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి మురిసిన భక్త కోటి ● పలుచోట్ల అన్నదాన కార్యక్రమం ● ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి
● సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో)** ఖమ్మం నగరంలో గాంధీ చౌక్ లోని పలు చోట్ల ఆలయాలల్లో సీతారాముల కళ్యాణం వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కాంగ్రెస్ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాల్లే కరుణించాలని సీతారాములవారిని తిలక్ వేడుకున్నారు.సారధి నగర్ శ్రీ రామ మందిరంలో అంబరానంటిన శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ 48 వ డివిజన్ సారధి నగర ప్రాంతంలో 1972లో స్థాపితమైన శ్రీరామ మందిరంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలు కందికొండ అరవింద్ నాగవేణి కుటుంబ సభ్యులచే శుక్రవారం శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవంలో వేలాదిమంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆ స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి దైవదర్శనాన్ని పొందారు. తదనంతరం భక్తులు స్వామివారి కళ్యాణ మండపంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పలు తీర్థ ప్రసాదములు మరియు తోట కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదములు స్వీకరించారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట రామారావు మాట్లాడుతూసారధి నగర్ ప్రాంతంలో ఆనాడు కొందరి ముఖ్యులు ఆలోచన మేరకు అనేకమంది భక్తుల ప్రోత్సాహంతో 1972లో శ్రీరామ మందిరం నిర్మాణం చేసి ప్రతి సంవత్సరం భక్తులు అందిస్తున్న కానుకలతో ఆ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం వేలాది మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించటం చాలా శుభ పరిణామం అని ఇంతటి భక్తి పర్వమైన కార్యక్రమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం మా కుటుంబ సభ్యులకు ఆ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ రామ భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం రావడం మేము చేసుకున్న పూర్వజన్మ సుకృతం.ఖమ్మం 41వ డివిజన్ లోని చెరువు బజార్ నందు శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో కన్నుల పండగ శ్రీ సీతారాములస్వామి వార్ల" కళ్యాణ మహోత్సవం ఒకే వేదిక మీద 108 జంటలతో సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం రిక్కబజార్ లో శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో108 జంటలతో ఒకే వేదిక మీద అంగరంగ వైభవంగా నిర్వహించారు సుమారుగా 3 వేల మంది కి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రతాపని నరింహారావు ఉపాధ్యక్షుడు ప్రతాపని వెంకటేశ్వర్లు గన్నారపు నాగేశ్వర రావు ప్రధాన కార్యదర్శి తాటికొండ నాగేశ్వరరావు యక్కల వెంకటేష్ ఈగల రాజు కనకరావు సుర విష్ణు రంగ భానుమూర్తి బోనగిరీ వెంకటేశ్వర్లు నీలం లక్ష్మణ్ రావు అనుమోలు చక్రధర్ పరిస రామ్మోహన రావు భూమా వెంకటేశ్వర్లు వందనప కృష్ణారావు మరియు మహిళా కమిటీ సభ్యులు ప్రతాపని శైలజ సత్యవాణి లక్ష్మీ యక్కల కన్య కొనటం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు . ప్రధాన అర్చకులు శ్రీ నల్లని చక్రవర్తుల జనార్ధన చార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించడం జరిగింది . విడోస్ కాలనీ లోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవ వేడుక అత్యంత వైభవంగా భరత్ ఆచార్యుల బృందం నిర్వహించారు. విడోస్ కాలనీ మరియు బ్యాంకు కాలనీ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సుమారు 7000 ల మంది భక్తుల కు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటుపల్లి శ్రీనివాస్ రావు చెరుకూరి రమేష్ ఏపూరి మధుసూదన్ కామ్రేడ్ వెంకటేశ్వర రావు భవనాశి కేశవ రావు పాపారావు మురళి సాదినేని శ్రీనివాస్ మిక్కిలినేని శ్రీనివాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం నగరంలో శ్రీనగర్ కాలనీ 7, 18 డివిజన్లలో సాయి గణేష్ నగర్‌లలో జరిగిన సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మరియు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిన అనిత, కార్పొరేటర్ నీరజ కౌన్సిలర్ వెంకటరెడ్డి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ నాయకులు కొడాలి గోవిందరావు కొప్పుల చంద్రశేఖర్ నెల్లూరి భద్రయ్య మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ ఇమామ్ భాయ్ రంజిత్ నాయక్ విప్లవ్ ఎనగండ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.





## ఆత్మకూరు(ఎం)నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్ లక్ష్మీనారాయణ

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలానికి నూతన ఎస్సైగా ఎన్ లక్ష్మీనారాయణ నియామకం.వీరు భువనగిరి నుంచి ఆత్మకూరు(ఎం)బదిలీపై వస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు భువనగిరికి బదిలీ అయ్యారు. మండల ప్రజలలో మంచిని సంపాదించుకున్న హనుమంత్.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆర్థిక సహాయం చేసిన బచ్చు రాధకిషన్ గుప్తా



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మారుపాక చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కీర్తిశేషులు బచ్చు వెంకటరాజయ్య-అండమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బచ్చు రాధాకిషన్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, ఉప సర్పంచ్ హనుమంతుల రమేష్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్, వార్డ్ మెంబర్లు భాష బోయిన పాండు,వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ,కందుల లక్ష్మి,జిల్లా నాయకులు ఉప్పల నరసింహ, మోతే యాదగిరిరెడ్డి,మండల యూత్ కార్యదర్శి నిమ్మనగోటి గణేష్,విద్యార్థి విభాగం కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, నాయకులు మారుపాక పరుశరాములు,దొంతరబోయిన వెంకటయ్య,కందుల సంతోష్, మోతే నందారెడ్డి,బూరుగు భాషయ్య,హనుమంతుల కుమార్,తిరుమలేష్,నార్కట్పల్లి ఐలయ్య,మార్పాక మల్లేశం, అంజయ్య,యాదయ్య,సిపిఎం నాయకులు భాషబోయున రాములు,మరిపెల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నీర్నెములలో ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణం

బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణ శాస్త్రి



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** శ్రీ రామ నవమి సందర్భంగా నీర్నెముల గ్రామంలోని శ్రీ శివ రామాంజనేయ స్వామి ఆలయంలో పురోహితులు బ్రహ్మ శ్రీ భేతోజు సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, శశిధర్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం ఆధ్యాత్మిక శోభతో అలరారగా వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలతో కనులపండుగగా ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహ దాతలు గత ముప్పది సంవత్సరాలుగా కీ. శే. దొంతరబోయిన రామ లక్ష్మయ్య ఆనవాయితీగా నిర్వ హిస్తున్న సీతారామ కళ్యాణం వారి ధర్మ పత్ని సక్కుబాయి,వారి కుటుంబ సభ్యులు దొంతరబోయిన దైవాధీనం,ధర్మావతి, దొంతరబోయిన ఆనంద బాబు, సంధ్య రాణి,దొంతరబోయిన కృపాసాగర్,బౌడుప్పల్ మాజీ కార్పోరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపాసాగర్, దొంతరబోయిన లీలా కిషోర్ కుమార్,దొంతరబోయిన నవీన్, శశికళ,ముఖ్యులు గ్రామ సర్పంచి, కందిమళ్ళ గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆవుల ఎల్లయ్య యాదవ్ ,ఆవుల పద్మ నరసింహ,మాజీ ఎంపీటీసీలు రామ్ సునీత శివకుమార్ ,నాగటి ఉపేందర్,ఉప సర్పంచ్ ఆవుల శ్రీ శైలం,మాజీ ఉపసర్పంచ్ చల్లా అనిత సత్య ప్రకాష్ ,వార్డ్ మెంబర్స్ చిన్నపాక రమేష్, పెరుమాండ్ల నవీన్,ముత్యాల కిషన్,కట్ట తనుశ్రీ,బోయిని ఐలమ్మ,నోముల ఉమారాణి, గ్రామ పెద్దలు వల్లే లింగారెడ్డి,వల్లే వెంకట్ రెడ్డి,ఆవుల మురళి,రుద్ర గణేష్,నోముల దశరథ,నోముల చిరంజీవి,బత్తుల కోటేశ్వర్ రెడ్డి, ఆవుల అశోక్,వల్లే శేఖర్ రెడ్డి,కట్ట కుమార్,ఆవుల శ్రీధర్,గ్రామ పెద్దలు,మాజీ వార్డు సభ్యులు, మహిళలు అన్న ప్రసాద కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లివాడ గ్రామంలో ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం





**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగినది.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రథమ పౌరుడు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ దంపతులు కళ్యాణ మహోత్సవానికి నూతన పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించినారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.గత ఆరు సంవత్సరాల నుంచి 50వేల రూపాయల సొంత ఖర్చులతో ప్రతి సంవత్సరం బెన్నూరి హరీష్ అపర్ణ దంపతులు బెన్నూరి శైలేష్ విజయ దంపతులు ఇట్టి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం అన్ని దానాల కెల్లా అన్నదానం చానా గొప్పదని వారిని మనస్ఫూర్తిగా అభినందించినారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకోవడం చాలా గొప్ప విషయమని ఆ సీతారామ చంద్రుల ఆశీస్సులు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని గ్రామంలో పాడిపంటలు అభివృద్ధి చెందాలని గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ఆ సీతారామచంద్రలను గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ దంపతులు మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంకణాల లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ పావురాల మచ్చగిరి,కంబాలపల్లి మధు,కడమంచి నరసింహ, దండిగా పాండు,నాంపల్లి లింగయ్య,బెల్లి నరసింహ,గడ్డం యాదగిరి,మహిళలు, గ్రామ పెద్దలు,గ్రామ యువత,పెద్ద ఎత్తున ఆ సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ దంపతులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపినారు.

## సుబ్లేడు గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి దంపతులు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సుబ్లేడు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలో హాజరై పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులురామసహాయం నరేష్ రెడ్డి వారి దంపతులు మరియు గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి సుమన్ రెడ్డి ఈ కార్యక్రమంలో శుక్రవారం ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవమును నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ భూక్య కానీల్ కుమార్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మాజి ఉప సర్పంచ్ బత్తుల వెంకటనారాయణ మాజీ వార్డ్ సభ్యులు గుంజా ఎలమంద రాచకొండ యుగంధర్ రాచకొండ శ్రీనివాస్ రాచకొండ సాయి రాచకొండ నరేష్, కాసా వంశి, గంధసిరి నవీన్ భూక్య రేఖ్య నాయక్ గంధసిరి ఉపేందర్ గంధసిరి సతీష్ గంధసిరి విజయ్ మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని మేడిదపల్లి బంధంపల్లి మరియు రఘునాధపాలెం గ్రామాలలో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక భక్తి శ్రద్ధతో పూజలు నిర్వహించి పాల్గొన్ని, శ్రీ సీతారాముల మహా అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామం వార్డు మెంబర్ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాలకవర్గం సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,



# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న సింధు ఆదర్శ్ రెడ్డి దంపతులు



పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మార్చి 27: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాల్లో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. రామచంద్రారెడ్డి నగర్ శివాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ఆంజనేయ స్వామి ఆలయంలో జరగనున్న కళ్యాణానికి శ్రీ సీతారామాంజనేయ దేవతల విగ్రహాలను ఆలయ శాశ్వత అధ్యక్షులు వెన్నవరం రాజేశ్వర్ రెడ్డి గారి గృహం నుంచి ఆలయం వరకు ఘనంగా ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి, సింధు ఆదర్శ్ రెడ్డి కళ్యాణంలో కూర్చొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, మ్యాక్ సొసైటీ, అన్నమయ్య కాలనీ, ఓల్డ్ ఎం.ఐ.జి ప్రాంతాలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని శ్రీరాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం, అశోక్ నగర్, మయూరి నగర్, జ్యోతి నగర్, కాకతీయ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ క్రిష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

సంస్థాన్ నారాయణపురం, మార్చి 27(క్రైమ్ మిర్రర్): సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అల్లందేవిచెరువు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, శ్రీ ఆంజనేయ దేవస్థాన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు, బంధుమిత్రులకు, గ్రామ ప్రజలకు, శ్రీ కృష్ణ యాదవ సంఘం అల్లందేవిచెరువు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి, సహకరించినటువంటి, గ్రామ ప్రజలకు, భక్తులకు, శ్రీకృష్ణ యాదవ సంఘం కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, శ్రీకృష్ణ యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు, భత్క శేఖర్, ఉపాధ్యక్షులు చిరగోని మహేష్, కార్యదర్శి జనిగల నరసింహా, కమిటీ సభ్యులు భత్క జంగయ్య, జనిగల నర్సింహా, చిరగోని మల్లయ్య, జనిగల యాదయ్య, భత్క భగవంతు, రమేష్, దాసరి జంగయ్య, నర్సింహా, శ్రీశైలం, జనిగల అంజయ్య, రాజు, విష్ణు, చందు కృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయ

### రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి పొన్నమోని మల్లేష్‌యాదవ్

గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతిపేట శ్రీ పాండురంగ శివాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి పొన్నమోని మల్లేష్‌యాదవ్--మంజుల దంపతులు, వెంకటేష్--వినోద దంపతులు తమ కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడుతూ శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయ అని, సమాజంలో ధర్మం, న్యాయం, సత్యం నిలవాలంటే శ్రీరాముని మార్గాన్ని అనుసరించడం అవసరమని పేర్కొన్నారు. ఈ పూజల్లో గ్రామ ప్రముఖులు, భక్తులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# కనుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం.. భక్తి పరవశంలో దమ్మాయిగూడెం

## ప్రత్యేక ఆహ్వానితులుగా ఆత్మ కమిటీ డైరెక్టర్ చావా శివరామకృష్ణ



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): దమ్మాయిగూడెం గ్రామం భక్తి, ఆనందాల సంద్రంగా మారింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్రామ ఉపసర్పంచ్ ఉన్నం రాజశేఖర్ భాను నెల్లూరి ప్రసాద్ లీల నెల్లూరు లవన్ కుమార్ నాగమణి బోడపట్ల సతీష్ రేఖ పుణ్య దంపతులు పీటల మీద కూర్చొని శ్రీరాముల వారి కళ్యాణం ఘనంగా శుక్రవారం దమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించారు గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి, ప్రతి ఇంటా భక్తి శోభ వెల్లివిరిసింది. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలు ఒక్కటై రాములోరి కళ్యాణాన్ని కనుల పండుగగా ఆస్వాదించారు. ఈ మహోత్సవాన్ని ఉన్నం రాజశేఖర్ పుణ్య దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పాల్గొని వేడుకలకు మరింత గౌరవాన్ని చేకూర్చారు. ఉదయం నుంచే వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ సీతారాముల కల్యాణ కార్యక్రమం ప్రారంభమై, అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. కళ్యాణ ఘట్టం వద్ద భక్తులు హారతులు ఇస్తూ, “జై శ్రీరాం” నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. సాయంత్రం జరిగిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలంకరించిన పల్లకిలో శ్రీ రామచంద్ర స్వామి విగ్రహాన్ని గ్రామమంతా తీసుకెళ్లగా, భక్తులు మార్గమంతా నీరాజనం పలుకుతూ, భజనలు చేస్తూ పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులతో, యువత భక్తి గీతాలతో ఊరేగింపును మరింత ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం ద్వారా సేవాభావాన్ని చాటుతూ నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు. ఈ శ్రీ సీతారాముల కళ్యాణం దమ్మాయిగూడెం గ్రామంలో ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. శ్రీ సీతారాముల ఆశీస్సులతో గ్రామం సుఖశాంతులతో అభివృద్ధి చెందాలని అందరూ ఆకాంక్షించారు.

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొన్న మణికొండ బీఆర్ఎస్ నాయకులు





గండిపేట(క్రైం మిర్రర్): మణికొండ, నెక్నాంపూర్ డివిజన్‌లలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కళ్యణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమంలో భాగంగా మణికొండ క్వార్టర్స్ పైప్‌లైన్ రోడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం, మణికొండ షిర్డీ సాయినగర్ ప్రెసెంట్ వ్యాలీలోని అమృత గ్రాండ్ గెటెడ్ కమ్యూనిటీకి, కేపిఆర్ కాలనీలోని సుఖసామెడోస్ అపార్ట్‌మెంట్, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన అల్కాపూర్ మహాత్మాగాంధీ పార్కు, అలకాపూర్ గంగోత్రి నక్షత్ర అపార్ట్‌మెంట్‌లకు వెళ్లి వారిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజల్లో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, విజయలక్ష్మి, సుమనళిని, భానుచందర్, రాజేంద్రప్రసాద్, మంజు, శ్రీధర్, రేఖ తదితరులు పాల్గొన్నారు.



## రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ

### ప్రపంచ శాంతికై ఖమ్మంలో ర్యాలీ

ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): ఖమ్మం నాయుడుపేట కతోలిక బిషప్ హౌస్ నందు రన్ ఫర్ జీసస్ పోస్టర్ ను ఆవిష్కరించినారు. క్రైస్తవులందరి ఆధ్వర్యంలో ఖమ్మం లో ఏప్రిల్ 4 శనివారం ఉదయం 6 గంటలకు రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయుడుపేట బిషప్ హౌస్ నందు కతోలిక బిషప్ శ్రీ శ్రీ డాక్టర్ సగిలి ప్రకాష్ కోఆర్డినేటర్ రెవరెండ్ ఫాదర్ తప్పేట శౌరి ఆధ్వర్యంలో పాస్టర్ల సమావేశము జరిగినది.

ఈ క్రమంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం తూర్పు మధ్య దేశాలలో జరుగుతున్న యుద్ధాలను నివారించాలని మానవాళికి జరుగుతున్న అపార నష్టాన్ని నివారించాలని తక్షణం యుద్ధం ఆగిపోవాలని ప్రపంచమంతా శాంతి నెలకొల్పాలని దీని ద్వారా సర్వమానవాళి శాంతి సమాధానాలతో జీవించాలని శాంతి కై ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపినారు. శనివారం ప్రపంచ శాంతి కోసం ప్రార్థించాలని ర్యాలీ చేయాలని ఈ ర్యాలీ రన్ ఫర్ జీసస్ పేరుతో శనివారం ఉదయం 6 గంటలనుండీ కొనసాగించాలని నిర్ణయించడం జరిగింది ఇది ఖమ్మం జిల్లా క్రైస్తవులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. గుడ్ ఫ్రైడే అనంతరము యేసు క్రీస్తు చనిపోయి లేచిన పునరుద్దాన సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో ఉన్న అస్థిరత పోవాలని శాంతిని ఆకాంక్షిస్తూ రేవరెండ్ ఫాదర్లు పాస్టర్లు చర్చి ఇతర డి నామినేషన్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరయ్యేవారు తెల్ల టీ షర్ట్ టోపీ ధరించి పాల్గొనాలని నిర్ణయించినారు. ప్రపంచ శాంతి కోసం జరిగే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాలు అత్యధికలు పాల్గొనాలని కోరినారు. ఈ సమావేశంలో అనేకమంది ప్రముఖ రెవరెండ్ ఫాదర్ లుఫాదర్ ఐజక్ ఫాదర్ విజయ్ ఫాదర్ శ్రీకాంత్ పాస్టర్ రమేష్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు.

## పాలేరు నియోజకవర్గం ముదిగొండ ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం మహోత్సవ వేడుకలు



ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో): శ్రీరామనవమి సందర్భంగా పాలేరు నియోజకవర్గం ముదిగొండ ప్రాంతీయ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగ జరిగినవి. పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు మాంగల్య సూత్రాలను మేళతాళ్ళలతో డప్పు వాయిద్యలతో ఊరేగించుకుంటూ తీసుకొని వచ్చి కుల మతాలకు అతీతంగా సాంప్రదాయ పద్ధతిలో వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం జరిపించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పఠాన్ యాకూబ్ షావలి (పాష) ఉపాధ్యక్షులు బెక్కం కనకయ్య కార్యదర్శి వల్లభనేని సాయిచరణ్ సహయ కార్యదర్శి కనకుల జాన్ రెడ్డి కోశాధికారి రుద్రగాని మాధవరావు కన్వినర్ మహమ్మద్ సిరాజ్ మరియు లారీ యజమానులు కమిటీ సభ్యులు మరియు డ్రైవర్లు క్లీనర్స్ ట్రాన్స్పోర్ట్ యజమానులు పాల్గొన్నారు .

## ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం మహోత్సవ వేడుకలు....

క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి : నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో చైత్ర శుద్ధ నవమి, శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల తిరు కళ్యాణోత్సవ వేడుకలలో గ్రామ సర్పంచ్ బోయిన వేణుడనాగ రాణి మరియు ధర్మకర్త కార్లపాటి రంగరావు పవిత్ర వేడుకలలో సతీసమేతంగా పాల్గొని తరపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు,సమర్పించి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..శ్రీసీతారాముల కృపాకటాక్షాలు గ్రామ ప్రజలపై నిత్యం ప్రసరించి సుఖసంతోషాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు.



క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 28-3-2026

# ఖమ్మం జిల్లాలో మిన్నంటిన రామనామ స్మరణ

## సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేతలు.

## ధర్మ పరిరక్షణే లక్ష్యంగా అడుగులు వేయాలి.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి మార్చి 27:** ఖమ్మం ఖానాపురం హవేలిలో ని వెంకటేశ్వర ఆలయంలో మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుని జన్మదినం మరియు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వ్యాప్తంగా శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కనులపండువగా జరిగాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి స్వామివారిని దర్శించుకున్నారు.



ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా జరిగిన ఈ వేడుకల్లో భాగంగా ఆయన తొలుత ఖానాపురం హవేలిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందిరా నగర్ రామాలయాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు అందుకున్న ఆయన, అక్కడ జరుగుతున్న వేడుకలను పర్యవేక్షించి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా అనంతారం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న నెల్లూరు కోటేశ్వరరావు ప్రత్యేక హారతులను భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వేడుకలను నిర్వహిస్తున్న శ్రీరామనవమి కమిటీ సభ్యులను, హిందూ బంధువులను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. రామరాజ్య స్థాపన లక్ష్యంగా, ధర్మ పరిరక్షణ దిశగా అడుగులు వేస్తున్న ప్రతి ఒక్కరి కృషి ఎంతో గొప్పదని ఆయన కొనియాడారు.

హైదరాబాద్ కేంద్రంగా భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని ముందుకు తీసుకుపోవడంలో అహర్నిశలు శ్రమిస్తున్న కమిటీ సభ్యుల కృషిని ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించి వారిని ప్రశంసించారు. జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీరాముడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా బీజేపీ నాయకులు అల్లిక అంజయ్య, ఆచంటి కోటేశ్వరరావు, వాకదాని రామకృష్ణ కార్యకర్తలు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని రామనామ స్మరణతో జిల్లాను భక్తిమయం చేశారు.



## సాహెబ్ నగర్ రామాలయంలో కన్నుల పండగగా శ్రీ సీతారాముల కళ్యాణ వేడుక

### కళ్యాణం నిర్వహించిన శివాలయ చైర్మన్ ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్ దంపతులు

**ఎల్బీనగర్ మార్చ్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** వనస్థలిపురం లోని రామాలయంలో శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా శివాలయ కమిటీ చైర్మన్ ముద్దగొని సతీష్ కుమార్ గౌడ్ దంపతులు నిర్వహించారు. పచ్చని తోరణాల తో, విగ్నేశ్వరుని పూజతో అర్చకులు పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్యాండ్ మేళాల చప్పుడులతో జైశ్రీరామ్ నినాదాలతో రామాలయం మారుమోగింది. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించి తరించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## పాతకక్షల కారణంగా స్నేహితుడిపై కత్తితో దాడి

గండిపేట(క్రైం మిర్రర్): స్నేహితుల మధ్య గోడవ కారణంగా మెడపై కత్తితో దాడి చేసిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం వాంబే కాలనీకి చెందిన రఘుపతి(22) అదే ప్రాంతానికి చెందిన వివేక్‌లు స్నేహితులు. గతంలో వీరికి గోడవ జరిగింది దీనిని మనస్సులో పెట్టుకున్న వివేక్ రఘుపతిని హత్య చేయడానికి పథకం వేసి శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయానికి రఘుపతి ఇంటికి వచ్చి నిద్రిస్తున్న అతడిపై తనతో పాటు తీసుకువచ్చిన ఒక కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడన్నారు. ఆ తరువాత రఘుపతి మెడపై రక్తస్రావ గాయానికి గురయ్యాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు గాయపడిన రఘుపతిని ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## మాయమైపోతున్న పార్కు స్థలాలు

### ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** పార్కు స్థలాలు కబ్జాదారుల చరలో పడి మాయమైపోతున్నాయని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్తాపూర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, టీఎన్‌జీవోస్ కాలనీ పరిధిలోని సర్వే నెంబర్ 156/1/2లో గత లేఅవుట్‌లో సుమారు 1200 గజాల స్థలం లేఅవుట్‌లో ఉన్నదన్నారు. కానీ దాన్ని మట్టి పోసి కొందరు పార్కు స్థలం లేకుండానే చేయాలని చూస్తున్నారన్నారు. హైడ్రా, జీహెచ్‌ఎంసీ అధికారులు పార్కు స్థలాన్ని కాపాడాలని పార్కు స్థలం సుమారు నాలుగు కోట్ల రూపాయల విలువ చేసే స్థలం అని కాలనీ వాసులు వెల్లడిస్తున్నారు. ఇప్పటికైనా హైడ్రా, జీహెచ్‌ంసీ అధికారులు తగిన చర్యలు తీసుకోని పార్కు స్థలాన్ని కాపాడాలని పార్కుగా హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## స్వామివారు ప్రజలను సుఖసంతోషాలతో కాపాడాలి

### మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్

గండిపేట(క్రైం మిర్రర్): శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం పద్మశ్రీహిల్స్ కాలనీ, రాధానగర్, ప్రశాంత్‌నగర్, బండ్లగూడ జాగీరు హనుమాన్ ఆలయంలో శ్రీ సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పూజల్లో మాజీ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలను సుఖసంతోషాలతో కాపాడాలని స్వామివారిని కోరుకున్నారు.



## అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట(క్రైం మిర్రర్): శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో వెలసిన చారిత్రాత్మక అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయ మర్యాదల ప్రకారం అర్చకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యక్తిగతంగా స్వామివారికి, అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అనంతరం జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ఆద్యంతం భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. లోకకళ్యాణం కోసం జరిగిన ఈ వేడుకల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేదపండితులు ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాచనం గావించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత పురాతనమైన, మహిమాన్వితమైన అమ్మపల్లి దేవస్థానం సీతారాముల కళ్యాణాన్ని వీక్షించడం నా పూర్వ జన్మ సుకృతం అన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ శ్రీరామచంద్రుడిని ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పిండిప్రోలు గ్రామంలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

### స్వయంభు సీతారాముల ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం

### రామాలయ నిర్మాణం తో ధన్యుడిని అయ్యా... నిర్మాణకర్త మడికంటి భూషయ్య, సుగుణమ్మ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో):** తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుంది ఎంతో మహోన్నత చరిత్ర కలిగిన సీతారాములు వందల సంవత్సరాల క్రితమే ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం లో స్వయంగా సీతారాములు అయోధ్య నగరాన్ని విడచి భద్రాచలం లో నడయాడిన స్థలంగా గుర్తించి అప్పటి రామదాసు ప్రజల సహకారం తో రామాలయాన్ని నిర్మించారు. అదే ఆనవాళ్ళతో తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి వెంబడి పిండిప్రోలు గ్రామ సమీపంలోని తిరుపతమ్మ దేవాలయం వద్ద శ్రీరామ పాదాలు స్వయంబుగా వెలిశాయని ఇక్కడ ప్రజల నమ్మకం ప్రజల నమ్మకాని ఆకాంక్షను నెరవేర్చేందుకు పిండిప్రోలు గ్రామానికి చెందిన మడికంటి భూషయ్య సుగుణమ్మ దంపతులు రాములవారి పాదాల వద్ద దేవాలయాన్ని నిర్మించాలని ఆకాంక్షతో కంకణ బద్ధులై దేవాలయం నిర్మాణాన్ని గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టారు అనుకున్నదే తడువుగా సీతారాముల ఆంజనేయ స్వామి దీవెనతో రామాలయ నిర్మాణానికి దాతలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరించారు. దీంతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తిచేసుకుని శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులతో వేదమంత్రాలు సాక్షిగా మంగళ వాయిద్యాలు మధ్య సీతారాముల కళ్యాణాన్ని జరిపించడానికి మడికంటి భూషయ్య సుగుణమ్మ దంపతులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున రాములవారి కల్యాణాని తిలకించి సీతారాముల ఆంజనేయ స్వామి కరుణకు పాత్రులు కావాలని ఆయన కోరారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు మహందాపురం సర్పంచ్ బోడ మంజు రవి దంపతులు పూజల సహదేవ యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు దొడ్డ గురవయ్య బండి వీరయ్య రామనబోయిన రవి పిట్టల పాపారావు దొండేటి నిర్మల్ రావు మీగడ సురేష్ తదితరులు ఉన్నారు



## శ్రీ సీత రాముల యాత్ర ప్రారంభించిన సర్పంచ్ కాటశీ వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి లో శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ ఆంజనేయ స్వామి యాత్ర ప్రారంభించిన సర్పంచ్ కాటశీ వెంకటేశం వారు మాట్లాడుతూ గ్రామం ప్రజలు సుభిక్షంగా ఉండాలని సిరిసంపదలు వర్షాలు సకాలంలో పంటలు సమృద్ధిగా పడి రైతులు ఆనందం గా ఉండాలని మనసారా స్వామివారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరి హరీష్ రెడ్డి కురు యాదయ్య ఏర్పుల మల్లేశ్వరి వెంకటేశం సాగర్ల నాగరాజు గుజ్జరి యాదగిరి భక్తజన బృందం పాల్గొన్నారు

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో పాల్గొని పూజలు చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు బొక్క బాల్‌రెడ్డి



**గండిపేట(క్రైం మిర్రర్):** శ్రీరామనవిమి సందర్భంగా దేవాలయాల వద్ద సీతారాముల కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు బొక్క బాల్‌రెడ్డి పలు దేవాలయాలను సందర్శించారు. ఉప్పర్‌పల్లి పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మండపాలను సందర్శించి, హైదర్‌గూడలోని కళ్యాణ మండపంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ పవిత్ర సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ప్రార్ధించారు. ధర్మం, న్యాయ, సత్యం మార్గంలో సమాజం నడవాలని ఆకాంక్షించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ముత్యాలమ్మ కుంటలో జారిపడి మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నాగెల్లి రామస్వామి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ చేశారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ 5వేలు ఆర్థిక సహాయం, గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య-మధుసూదన్ రెడ్డి 50కేజీల బియ్యం, సీనియర్ నాయకులు బాషనపల్లి మల్లయ్య 25కేజీల బియ్యం, ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ 25కేజీల బియ్యం, వార్డు సభ్యులు పురం శ్రవణ్ కుమార్ 25కేజీల బియ్యం మృతుని కుటుంబానికి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో నాగం జనతారెడ్డి,దామల్ల రమేష్,గుర్రం సత్యనారాయణ, యాస చంద్రారెడ్డి, బాషిపంగ మధు, మెంటబోయిన వెంకన్న, దుబాషి మల్లయ్య, కనకం నాగరాజు, కాసోజు విక్రమ్, గుర్రం మహేష్, కాసోజు విజయ్, కనకం గణేష్,బొమ్మిడి వినయ్, గొడిశాల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.